విశ్వభారతి ప్రొడక్షన్స్

శ్రీమంతుడు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ నిర్మాత: జి. రాధాకృష్ణమూర్తి



న టీ న టు లు

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, రమణారెడ్డి,
రాజబాబు, రావికొండలరావు, సాక్షిరంగారావు,
జె. వి. యల్. నరసింహారావు, రామకోటి,
వై. వి. రాజు, బాబు, డి. రమణారెడ్డి,
మాస్టర్ ఆదినారాయణ.

జమున, సూర్యకాంతం, జయకుమారి, ఝాన్సి,
బేబి శ్రీదేవి, రాజేశ్వరి, నాగు,
దేవకి, గిరిజ.

దర్శకత్వం	: ప్రత్యగాత్మ
నిర్మాత	: జి. రాధాకృష్ణమూర్తి
కథ, మాటలు	: ముళ్ళపూడి వెంకటరమణ
పాటలు	: దాశరథి, కొసరాజు, నారాయణరెడ్డి, ఆరుద్ర.
సంగీతం	: టి. చలపతిరావు
నేపథ్యగాయకులు	: ఘంటసాల, పి. సుశీల, జిక్కి, ఎల్. ఆర్. ఈశ్వరి, జయదేవ్.
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	: కె. యస్. రామకృష్ణారావు, L.C. & S.E.

విడుదల : ఆంధ్రా, నైజాం, సీడెడ్ : నవయుగ ఫిలింస్,
మైసూర్ : వాణీ ఫిలిమ్స్,
ఒరిస్సా : నాగేశ్వర పిక్చర్స్.

పాటల పుస్తకం వెల : 10 పైసలు

కథాసంగ్రహం

విజ్ఞానం వెర్రితలలు వేస్తున్న యీనాడు ఎన్నో వ్యాధులకు మందు కనిపెట్టారు. కాని ధనదాహం అనే వ్యాధికి మాత్రం యింతవరకూ విరుగుడు కనిపెట్టలేదు. నాగరికత ప్రబలిన కొద్దీ యీ "వ్యాధి" కూడా మానవ హృదయాలలో వేళ్ళు బలంగా పాతుకుంటోంది. మానవుడు కనిపెట్టిన మారణాయుధాలన్నింటికంటే భయంకరమైంది డబ్బు. దానికోసం ఆప్యాయత, అనురాగం, ప్రేమ, బంధుప్రీతి మరిచిపోయి వీధికుక్కల్లా పోట్లాడుకుంటున్నారు. ఈ పోట్లాటలో కొంతమంది అమాయకులు బలైపోతుంటారు.

శ్రీమంతుడైన రాజా ధనవంతుడైన పాపానికి తనచుట్టూ ఐనవాళ్ళలోనే శత్రువుల్ని సంపాదించుకున్నాడు. రాజా తండ్రి చలపతి – బంజరుభూములమీద అధికారి – శేఖర్ – ప్రాణమిత్రులు. శేఖరం చలపతికి శాంక్షన్ చేయించిన భూమిలో మైకా కనిపించింది. ఇల్లు తాకట్టుపెట్టి డబ్బు యిచ్చి శేఖరం ఆ మైకాగని త్రవ్వటానికి తోడ్పడ్డాడు. బంగారు గజ్జెలతల్లి చలపతి యింట్లో నాట్యం ప్రారంభించింది. జేష్టాదేవి శేఖర్‌ని ఆశ్రయించింది.

చలపతి అకస్మాత్తుగా మరణించటంతో ఆ ఆస్తిమీద ఓ పాపిష్టి కన్నువేసిన మేనత్త కాసులమ్మ రాజాకి గార్డియన్ అయింది. రాజాని పనికిరానివాడ్ని చేయడంకోసం అతనిని వ్యసనాలకు అలవాటు చేసింది. శేఖరం కూతురు – రాజా చిన్ననాటి స్నేహితురాలు – రాధ రాజాని చూడటానికి వచ్చి వ్యసనాలకు బానిస అయిన అతన్ని చూచి బాధపడి ఏవిధంగానైనా అతన్ని బాగుచేయాలని కంకణం కట్టుకుంది. రాధ రాజా దృష్టిలో పడింది. కన్ను మనసు చెదిరిన రాజా ఆమెను పిలిపించాడు. కన్నుతెలియని కామావేశంలో మీదపడ్డ రాజాను ఆ చెంప యీ చెంప వాయించింది రాధ. దెబ్బకు దేవేంద్రలోకం కనిపించిన రాజాకు నిషాదిగిపోయి రాధను గుర్తుపట్టి సిగ్గుపడ్డాడు.

"మనిషివై పుట్టినందుకు చనిపోయే లోపల ఒక్క నిముషమైనా మనిషిగా బ్రతికచూడు"

అనే రాధ ప్రబోధన రాజాలో నిద్రాణమయివున్న మనిషిని మేల్కొలిపింది. తన మిల్లు కార్మికులలో ఒకడిగా చేరిపోయి కాసులమ్మ నాటకాన్ని పసికట్టాడు. రాజాలో కలిగిన పరివర్తనకు ఆనందపడిపోయిన రాధ అతనితో వివాహానికి యిష్టపడింది.

అయితే ఒకరికి మంచి, మరొకరికి చెడుగా కనిపిస్తుంది. రాజాలో పరివర్తన కాసులమ్మకు కంటగింపయింది. ఆ స్వార్థపరురాలి కుట్రతో రాజా తీవ్రంగా గాయపడ్డాడు. రాజా ఎక్కువకాలం బ్రతకడని డాక్టర్ చెప్పిన మాటవిని, రాధ జీవితాన్ని పాడుచేయటం యిష్టంలేని రాజా ఆమెను తన మీద ఆశ వదులుకోమన్నాడు. 'ఒకరోజు బ్రతికినా అతని భార్య కావా'లనే పట్టుబట్టింది రాధ. పండంటి రాధ జీవితాన్ని పాడుచేయటం యిష్టంలేక.... ....

ఏం చేస్తాడు రాజా ?

రాధ ప్రేమ పరిణామం ఏమిటి ?

కాసులమ్మ కుట్ర నెరవేరుతుందా ?

అన్యాయం న్యాయాన్ని గొంతు పిసుకుతుందా ?

ధర్మంమీద అధర్మం విజయం సాధిస్తుందా ?

వెండి తెరమీద చూడబోతున్నారుగా !

రచన :　　　　　　　　పాట నెం. 1　　　　　　　　పాడినవారు :

దాశరథి　　　　　　　　పి. సుశీల, జిక్కి అండ్ కోరస్

చిట్టి పొట్టి బొమ్మలు
చిన్నారి బొమ్మలు

బుల్లి బుల్లి రాధకు
ముద్దు ముద్దు రాజుకు

పెళ్ళండి - పెళ్ళి
ముచ్చటైన పెళ్ళి —— బహు
ముచ్చటైన పెళ్ళి....

కొంగులు ముడివేసీ
కోర్కెలు పెనవేసీ
బుగలపై సిగ్గుతో
కన్నులలో వలపుతో
అడుగులలో అడుగులతో
నడిచిపోవు బొమ్మలు....　　　　॥చిట్టి పొట్టి॥

మెరిసిపోవు తాళితో
మెడలో పూమాలతో
మేళాలూ - తాళాలూ
సన్నాయి - బాజాలూ
రాజు వెంట రాణి
కాళ్ళకు పారాణి
చేయి చేయి కలుపుకొనీ
చిందులేయు బొమ్మలు....　　　　॥చిట్టి పొట్టి॥

పూల పల్లకీలో
ఊరేగే వేళలో
కోయిలమ్మ - పాటతో
చిలకమ్మల ఆటతో
అంతులేని ఆశలతో
గంతులేయు బొమ్మలు....　　　　॥చిట్టి పొట్టి॥

రచన :
ఆరుద్ర

పాట నెం. 2

పాడినవారు :
ఘంటసాల అండ్ కోరస్

మొదటి పెగ్గులో మజా
వేడి ముద్దులో నిషా
కొత్త వలపుల రుచీ రుచీ
అనుభవిస్తే ఖుషీ ఖుషీ
అమ్మమ్మ పప్పప్ప దద్దద్ద నిన్నిన్నిషా

రేపు సంగతి మనకేల
నేడు సుఖపడు మనసార
పండితే నీ మోజు
పండుగే ప్రతిరోజు
అమ్మమ్మమ్మమ్మమ్మ ఏమి మజా ॥మొదటి॥

తన పర భేదం లేనిది
తాగుడులోనే వున్నది
నింపుకో మధు పాత్ర
సాగనీ సుఖయాత్ర
అమ్మమ్మమ్మమ్మమ్మ ఏమి మజా ॥మొదటి॥

రచన :
దాశరథి

పాట నెం. 3

పాడినవారు :
పి. సుశీల, ఘంటసాల

ఆమె : కొంటెచూపు లెందుకులేరా
జంటితేనె లందిస్తారా
నీవు నాకు తోడైవుంటే
లోకాలే గెలిచేస్తారా

అతడు : కన్ను కలిపి కవ్వించేవు
వెన్నలాగ కరిగించేవు
నిన్ను చేరి నీరైపోతే
నన్ను చూచి నవ్వేసేవు

ఆమె : ఇన్నినాళ్ళు దాచిన వయసు
ఈనాడే కానుక నీకు
కలకాలం నీ కౌగిలిలో
కరగాలని కోరిక నాకు ॥కొంటెచూపు లెందుకులేరా॥

అతడు : మధుశాలవు నీవై నావు
బాటసారి నేనై నాను
ఓ లైలా నీ వాకిలిలో
మజునూనై నిలుచున్నాను

ఆమె : నీలి కురుల నీడలోన
నిన్ను దాచుకుంటా నేను
నిండు వలపు మేడలోన
నిన్ను దోచుకుంటా నేను ॥కొంటెచూపు లెందుకులేరా॥

రచన : పాట నెం. 4 పాడినవారు :
దాశరథి ఘంటసాల

ఆహా ! ఏ మందము
ఒహో ! ఈ చందమూ
నీ తీయని పెదవుల తొణికే మధువులు నావే ॥హే॥
చిన్నారి చిలకలెన్నో
చేరాయి కోరి నన్ను
ఆహాహా ! అయితేనేం !
అందాల రామచిలక
అలరించె నేడు నన్ను
ఈ బింకము, ఈ పొంకము
ఏనాడు చూడలేదే హె హె హే ॥ఆహా! ఏ మందము॥
నీ దారి చూచి చూచీ
నిను కోరి వేచి వేచీ
మనసేలనో, చెలరేగేను
నే నిలువలేను రావే, ఆహాహా! ॥ఆహా! ఏమందము॥
అరచాటు పైటలోన
అరమోడ్పు కనులలోన
ఆ వొంపులు ఆ సొంపులు
నే తాళలేను రావే ॥ఆహా! ఏ ఘుందము॥

రచన ; పాట నెం. 5 పాడినవారు :
కొసరాజు ఎల్.ఆర్. ఈశ్వరి అండ్ కోరస్

హరీల రంగ అనవలెరా
చెప్పినది వినవలెరా - ఎందుకని అడగకురా

ముందు గతి కనవలెరా
మన గురువుల బోధలు విననివారికి
ముక్తిలేదు గదరా ॥హరీల రంగ అనవలెరా॥

అమృతం తాగిన దేవతలు
చావన్నది లేకున్నారు
జలసాలో మునిగున్నారు
మాయా దేహం వున్న మానవులు
మమతలలో పడివున్నారు
మట్టి బొమ్మలుగ వున్నారు ॥హరీల రంగ అనవలెరా॥

నువ్వూ నేను నా స్తినీ
వెంబడిరాదీ ఆస్తి
వున్నంతవరకేరా యీ గస్తీ
పరుల దోచి నువు దాచిన ధనము
ఎంతో కాలము నిలువదురా
పోయేటప్పుడు తెలియదురా ॥హరీల రంగ అనవలెరా॥

వెయ్యకురా మాయ వేషాలు
చెయ్యకురా పాడు మోసాలు
చాలించరా చిద్విలాసాలు
తిన్నయింటి వాసాల నెన్నితే
చిత్రగుప్తుడు చూస్తాడు
యముడు తోలు ఒలిచేస్తాడు ॥హరీల రంగ అనవలెరా॥

రచన : పాట నెం. 6 పాడినవారు :
సి. నారాయణరెడ్డి పి. సుశీల

చల్లని వెన్నెలలో
నా ఒడిలో నిదురపో
అల్లరి మానుకొనీ
నా మదిలో ఒదిగిపో
కలతలు పోవాలనీ
తొలకరి రావాలనీ
వలపుల జల్లులో
బ్రతుకులు పండాలనీ

వేచిన కన్నులతో
వేసారి వున్నాను ॥చల్లని వెన్నెలలో॥

మమతల ఉయ్యాలలో
మనసులు ఊగాలనీ
మల్లెల పందిరిలో
మనువులు కూడాలనీ
కోటి దేవుళ్ళనే
కొంగు సాచి అడిగేను ॥చల్లని వెన్నెలలో॥

నీ కన్నుల రేకులలో
నిండు కలలు పూయాలనీ
వాడని ఆ కలలలో నా
నీడ చూసుకోవాలనీ
ఎన్నెన్నో ఆశలతో
ఇన్నాళ్ళు వున్నాను ॥చల్లని వెన్నెలలో॥

రచన : దాశరథి

పాట నెం. 7

పాడినవారు : ఘంటసాల

ఎంతో చిన్నది జీవితం
ఇంకా చిన్నది యవ్వనం
ఎంతో చిన్నది జీవితం
ఇంకా చిన్నది యవ్వనం
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు ఆగదు యవ్వనం ॥ఎంతో॥

ప్రతి నిమిషం విలువైనది
ప్రతి మగువ సొగసైనది
రోజొక తాజా రోజాపై
మోజు పడేదే యవ్వనం
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు ఆగదు యవ్వనం ॥ఎంతో॥

మమతలు నీలో పెంచకు
భ్రమలో కాలం గడపకు

ఎవరికి వారే తెలుసుకో
యమునా తీరే కలుసుకో
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు ఆగదు యవ్వనం ॥ఎంతో॥

హాయిగ జీవించేందుకు
వెనుకా ముందు ఎందుకు
మధువులు నిండిన అధరము
అన్నిటిలో అతిమధురము
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు ఆగదు యవ్వనం ॥ఎంతో॥

రచన : కొసరాజు

పాట నెం. 8

పాడినవారు : ఘంటసాల

బులి బులి ఎర్రని బుగ్గలదానా
చెంపకు చారెడు కన్నులదానా
మరచిపోయావా - నువ్వే
మారిపోయావా - అయ్యో
మరచి పోయావా - నువ్వే
మారిపోయావా——

చెడదారిలో తిరిగానే-నీ
చెంపదెబ్బలే తిన్నానే
మంచిమాట నీ నోట వినాలని
మనసు మార్చుకొని వచ్చానే-వచ్చానే ॥బులి బులి॥

బొమ్మల పెళ్ళి చేశావే-ఈ
బొమ్మకు హారం వేశావే
చచ్చి బ్రతికి నీ చెంతకు వస్తే
నన్నే కాదని అంటావే-అంటావే ॥బులి బులి॥

ఎవడో రాజా అంటావే-నీ
రాజా నే కాదంటావే
కళ్ళు తెరుచుకో నిజం తెలుసుకో
కావాలంటే పరీక్ష చేసుకో - చూసుకో ॥బులి బులి॥

టెక్నీషియన్లు

డైరెక్టర్ ఆఫ్ ఆడియోగ్రఫీ	:	ఎ. కృష్ణన్, బి. ఎ.
రికార్డింగ్స్	:	వాహిని, జెమిని, ఎ. వి. యం.
రీ రికార్డింగ్	:	శివరాం (వాహిని)
కళాదర్శకుడు	:	జి. వి. సుబ్బారావు
ఎడిటింగ్	:	పి. శ్రీహరిరావు
మేకప్	:	కె. ఎస్. చౌదరి, జె. మాధవరావు
దుస్తులు	:	ఎం. కె. రామారావు, జి. వీర్రాజు
శిరోజాలంకరణ	:	టి. సుబ్బారావు
నృత్యం	:	తంగప్ప, పసుమర్తి, సుందరం
స్టంట్స్	:	శ్యాంసుందర్
స్టూడియో	:	శ్రీ సారథీ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్, హైద్రాబాద్
ప్రొసెసింగ్	:	ఎస్. రాజన్న
అవుట్‌డోర్ యూనిట్స్	:	ప్రసాద్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, శారదా ఎంటర్ ప్రైజెస్
స్టిల్స్	:	ఎం. సత్యం (జైహింద్ స్టూడియో)
ప్రెస్ పబ్లిసిటీ	:	ఎన్. వి. కె. ఆర్. అండ్ కల్పనా ఎంటర్ ప్రైజెస్
పబ్లిసిటీ డిజైన్స్	:	గంగాధర్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	అక్కినేని వెంకటరత్నం
ప్రొడక్షన్ మేనేజర్సు	:	ఎస్. చిట్టిబాబు, పి. వెంకటేశ్వరరావు
అసోసియేట్ డైరెక్టర్	:	కె. సుబ్బారావు

అసిస్టెంట్స్ :

సంగీతం	:	జయదేవ్, సూరపరాజు
కెమేరా	:	గోపినాథ్, L. C. & S. E.
కళ	:	జె. సూర్యనారాయణ
ఎడిటింగ్	:	ఎస్. మహేశ్వరరావు
మేకప్	:	టి. రాము, పి. అబ్బాజి
స్టంట్స్	:	శంకర్
స్టిల్స్	:	వీరచరణ్, సుందరం
డైరెక్షన్	:	ఎస్. రాధాకృష్ణ, ఎస్. విశ్వేశ్వరరావు, బి. కాం.

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 4.

